క్లుప్తంగా

సాహు మహారాజ్ జయంతి వేడుకలు



పరకాల : బీఎస్పీ ఆధ్వర్యంలో రిజర్వేషన్ల పితామహుడు సాహు మహారాజ్ జయంతి వేడుకలను పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పరకాల అధ్యక్షుడు ఎల్తూరి శ్రీనివాస్ మాట్లాడారు. సామాజిక న్యాయం కోసం బ్రాహ్మణేతరులకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ అసెంబ్లీ అధ్యక్షుడు అమ్జద్ బాషా, మండల కార్యదర్శి కొయ్యడ కుమార్, 6వ డివిజన్ అధ్యక్షుడు అలీ పాల్గొన్నారు.

'బలగం' మొగిలికి సాయం



దామెర : 'బలగం' సినిమాలో మానవ సంబంధాలను కళ్లకు కట్టినట్లు పాట పాడి నటించి ప్రేక్షకుల మన్ననలు అందుకున్న పస్తం మొగిలికి మండల కేంద్రానికి చెందిన బాగాని శ్రీకాంత్ సోమవారం రూ.2,500 ఆర్థికసాయం అందించారు. అలాగే 50 కిలోల బియ్యం అందించారు. మొగిలి కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ నగరంలోని ఓ ఆస్పత్రికి డయాలిసిస్ కోసం రాగా ఆయన్ను శ్రీకాంత్ కలిశారు. మొగిలి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

నివాళి



ఐనవోలు : మండలంలోని రెడ్డిపాలెం గ్రామానికి చెందిన తానుగుండ్ల కస్పారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహానికి వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. చైర్మన్ వెంట సర్పంచ్ శ్యామల బాల్‌రెడ్డి, నాయకులు చీకటి శ్రీను, బుచ్చిరెడ్డి తదితరులున్నారు.

వెంకటాపురంలో..

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గుడ్డేటి ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె మృతదేహానికి కాంగ్రెస్ నాయకుడు ఇమ్మాన్యుయల్ రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందించారు. రాజు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మేట చిరంజీవి, మేకరి రమేశ్, గుడ్డేటి అమోజ్, నీలం రాజు, కాత వీరస్వామి, ఐలయ్య, యాదయ్య, చేరాలు, భాస్కర్, మహేందర్, సామేల్, వెంకటేశం, కుమార్ ఉన్నారు.

'అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదు'

దామెర : పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు మెంతుల రాజు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడారు. కొమ్మాల గ్రామంలోని వ్యవసాయ భూమిలో జరిగిన గొడవకు ఎమ్మెల్యేకు సంబంధం లేదన్నారు. ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఎదుగుదలను ఓర్వలేక, నేరుగా ఎదుర్కొనే దమ్ములేకే ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. ఇకపై ఎమ్మెల్యేపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

నేడు నీటి సరఫరా బంద్

వరంగల్ అర్బన్: వరంగల్ రంగశాయిపేట వాటర్ ట్యాంకులో మిషన్ భగీరథ మరమ్మతు పనులు కొనసాగుతున్నందున మంగళవారం నీటి సరఫరా ఉండదని బల్దియా ఈఈ శ్రీరామోజు శ్రీనివాస్ తెలిపారు. ఈమేరకు రంగశాయిపేట వాటర్ ట్యాంకు పరిధిలోని రంగశాయిపేట, శంభునిపేట, విశ్వనాథకాలనీ, గణేష్‌నగర్, నాయుడు పెట్రోల్‌పంపు, లెనిన్‌నగర్, సాయినగర్, మైసయ్యనగర్ ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

మహిళా కాంగ్రెస్ సిటీ అధ్యక్షురాలిగా శ్రీలత

వరంగల్: వరంగల్ సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నగరంలోని కరీమాబాద్‌కు చెందిన చెందిన బొౌరిశెట్టి శ్రీలతను జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆదేశాల మేరకు నియమించినట్లు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ తెలిపారు. ఈమేరకు నియామక ఉత్తర్వులను హనుమకొండలోని ఎర్రబెల్లి స్వర్ణ ఇంటిలో శ్రీలతకు సోమవారం అందజేశారు. కాగా, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన స్వర్ణ, పార్వతమ్మకు శ్రీలత కృతజ్ఞతలు తెలిపారు.



ఐనవోలు : విద్యార్థులతో చదివిస్తున్న రవికాంత్



ఆత్మకూరు : మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి



కమలాపూర్‌లో..

పఠనాసక్తితో చదువుల్లో రాణించాలి

● విద్యాశాఖ రాష్ట్ర పరిశీలకుడు రవికాంత్

ఐనవోలు : 'చదువుతూ నేర్చుకుందాం.. నేర్చుకుని చదువుదాం' నినాదంతో పఠనాసక్తి పెంచుకుని చదువుల్లో రాణించాలని విద్యాశాఖ రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ కె.రవికాంత్ కోరారు. మండలంలోని ఐనవోలు, వెంకటాపురం, ఒంటిమామిడిపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో, కేజీబీవీలో సోమవారం ఆయన పఠనోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ధారాళంగా చదవడాన్ని, చదువుతూ ఆనందం పొందడాన్ని అలవర్చుకుని స్వతంత్ర పాఠకులుగా ఎదగాలనే లక్ష్యాలతో ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతిరోజు ప్రతి పీరియడ్‌లో చివరి 10 నిమిషాలు ఆయా సబ్జెక్టుకు సంబంధించిన పాఠ్యాంశాన్ని విద్యార్థులతో బాహ్య పఠనం చేయించాలని స్పష్టం చేశారు. లైబ్రరీకి ప్రతిరోజు ఒక పీరియడ్ కేటాయించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని మిగతా పాఠశాలల్లో హెచ్‌ఎంలు ప్రారంభించారు. కార్యక్రమాల్లో జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి రాధ, మండల నోడల్ అధికారి డాక్టర్ తాళ్లపెల్లి రమేష్, స్పెషల్ ఆఫీసర్ కోటగిరి సునీత, శ్రీహర్షుడు, గోపు ఆరోగ్యమ్మ, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, సీఆర్‌పీ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పఠనంతో అవగాహన, స్పష్టత

ఆత్మకూరు : పాఠ్యాంశాల పఠనంతో విద్యార్థులకు అవగాహనతోపాటు స్పష్టత వస్తుందని పాఠశాల విద్య రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జేడీ) సత్యనారాయణరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీ సెకండరీ స్కూల్‌లో పఠనోత్సవాన్ని డీఈఓ అబ్దుల్ హైతో కలిసి ఆర్జేడీ సత్యనారాయణ ప్రారంభించి మాట్లాడారు. పఠనానికున్న ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించాలని ఉపాధ్యాయులకు సూచించారు. డీఈఓ అబ్దుల్ హై మాట్లాడుతూ నిరంతరం పఠనం వల్ల అభ్యసనా శక్తి పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నిర్మల కుమారి, ఉపసర్పంచ్ వంగాల స్వాతి భగవాన్‌రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ పార్శ రవీందర్, ఉపాధ్యాయులు మార్త సురేందర్, పద్మ, వెంకట్రామ్‌రెడ్డి, శేష గిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ : మండల కేంద్రంలోని ఎంపీపీఎస్



ఎల్కతుర్తిలో..



ధర్మసాగర్ : వేలేరులో..



ధర్మసాగర్‌లో..

టాకీస్ ఏరియా స్కూల్‌లో రీడింగ్ కార్నర్, పుస్తక పఠనోత్సవాన్ని జిల్లా కోఆర్డినేటర్ (జెండర్ అండ్ ఈక్వాలిటీ) సునీత ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పవన్‌కుమార్, కేజీబీవీ ఎస్‌ఓ అర్చన, ఎస్జీటీ మమత, సీఆర్పీలు సుభాష్, శ్రీనివాస్, ఐఈఆర్పీ టీచర్ రవి పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో పోటీతత్వం పెంచడమే ధ్యేయంగా పఠనోత్సవం కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎంఈఓ ఈసరి రవీందర్ తెలిపారు. మండలంలోని దామెర గ్రామంలోని జెడ్పీ బాలికల హైస్కూల్‌లో పఠనోత్సవ కార్యక్రమాన్ని ఎఫ్‌ఎల్‌ఎన్ నోడల్ అధికారి ఎల్.మనోహర్ నాయక్‌తో కలిసి ఎంఈఓ రవీందర్ సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ధారళంగా చదవడాన్ని అలవాటు చేసుకోవడం, చదువులో ఆనందించడం, స్వతంత్ర పాఠకులుగా ఎదగడం పఠనోత్సవ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సాంబశివ రెడ్డి, ఉపాధ్యాయులు రామాంజనేయులు, బొల్లం సాల్మన్, సీఆర్పీ రవికుమార్ పాల్గొన్నారు.

ధర్మసాగర్ (వేలేరు) : మండలంలోని వివిధ పాఠశాలల్లో పఠనోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వేలేరు ఎంపీపీ స్కూల్‌లో హెచ్‌ఎం లీలాబాయి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో



దామెరలో..

నోడల్ అధికారి మహేష్ నాయక్, జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం నాగకుమారి పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఆర్పీ మొగిలిచర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మసాగర్ మండలంలో..

మండలంలోని ముప్పారం శివారులోని కేజీబీవీలో, పెద్దపెండ్యాలలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల నోడల్ ఆఫీసర్ డాక్టర్ బి.రాంధన్ హాజరై మాట్లాడారు. అనంతరం దాత ఉమారాణి అందించిన నోట్ బుక్కులను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కె మాధవి, పెద్ద పెండ్యాల సర్పంచ్ ఆకారపు అన్నమ్మ, ఎస్‌ఎంసీ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

దామెర : మండలంలోని తక్కళ్లపహాడ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ బింగి రాజేందర్ మాట్లాడారు. విద్యార్థులు పఠనాసక్తిని పెంచుకోవాలని కోరారు. పూర్వ ఉపాధ్యాయుడు మురళి రూపొందించిన గణిత భావనల పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నర్సింగరావు, ఉపాధ్యాయులు నిర్మల, గోపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, వీరస్వామి, శ్యామ్‌సుందర్, రమాదేవి పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే



కమలాపూర్ : శవయాత్ర నిర్వహిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు, కులస్తులు



పరకాల : నిరసన తెలుపుతున్న నాయకులు

కమలాపూర్ : ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్ కులస్తులకు బహిరంగ క్షమాపణ చెప్పాల్సిందేనని ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పోతిరెడ్డి రఘు డిమాండ్ చేశారు. ముదిరాజ్ కులస్తులను ఉద్దేశించి కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పల్ గ్రామంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. కౌశిక్‌రెడ్డి శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు. దిష్టిబొమ్మను దహనం చేయకుండా అడ్డుకునేందుకు పోలీసులు యత్నించగా ముదిరాజ్ కులస్తులు రోడ్డుపై బైఠాయించి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఓవైపు తోపులాట చోటు చేసుకోగా మరోవైపు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి రఘు మాట్లాడారు. ముదిరాజ్ కులస్తుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. కౌశిక్‌రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామాల్లో తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం కార్యదర్శి పోతిరెడ్డి ఓదెలు, నాయకులు శ్రీనివాస్, కృష్ణ, రాజేశ్, కొమురయ్య, ధర్మయ్య, మోహన్, శంకర్ పాల్గొన్నారు.



దామెరలో..

పరకాల : ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఆ సంఘ భవనం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకుడు అల్లె దశరథం మాట్లాడారు. ముదిరాజ్ కులానికి చెందిన జర్నలిస్టు అజయ్‌పై దాడి చేయడంతోపాటు కులం పేరుతో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పడంతోపాటు ఆయన్ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వీర్ల అజయ్‌కుమార్, అల్లం సాంబయ్య, వీర్ల సమ్మయ్య, సాదు సర్వేశం, రాజేందర్, ఓదేలు, గండి రమేశ్, వీర్ల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

దామెర : మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో దామెర, ల్యాదెళ్ల, పసరగొండ గ్రామాల ముదిరాజ్ కులస్తులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం అంతిమ యుద్ధం

● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ

పరకాల : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత సాధించేదానికి అంతియుద్ధం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు కృష్ణ కోరారు. పట్టణంలో సోమవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ పరకాల నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పార్లమెంటులో వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించేలా పోరాటాన్ని తీవ్రతరం చేసేలా గ్రామాల్లో కమిటీలతో ఉద్యమాన్ని బలోపేతం చేయాలని సూచించారు. ఈనెల 30న పరకాలలో తలపెట్టిన ఎమ్మార్పీఎస్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర



మాట్లాడుతున్న గోవిందు కృష్ణ

కార్యదర్శి ఏకు శంకర్, ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళి, రాష్ట్ర నాయకుడు పాముల సుబ్బయ్య, జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్, నాయకులు కట్ల రాజశేఖర్, కడార్ల నవీన్, బొచ్చు తిరుపతి, ముక్కెర రమేశ్, నోముల శ్రీనివాస్, గోనెల రమేశ్, హేమంత్ పాల్గొన్నారు.

'కేంద్ర' పథకాలపై చైతన్యపర్చాలి

కమలాపూర్ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్‌రెడ్డి కోరారు. మండలంలోని శంభునిపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన 'ఇంటింటికి బీజేపీ' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు. తొలుత నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం



ప్రజలతో మాట్లాడుతున్న అశోక్‌రెడ్డి, నాయకులు

గడచిన తొమ్మిదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతోపాటు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, పోలింగ్ బూత్ అధ్యక్షుడు పెండ్యాల తిరుపతిరెడ్డి, కనుకుంట్ల బ్రహ్మాచారి, సీనియర్ నాయకులు గొంది ఆదిరెడ్డి, పిడిశెట్టి శ్రీనివాస్, కిరణ్, పెండ్యాల నవీన్‌రెడ్డి, గువ్వాడ సంతాజి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుడిసెల స్థలంలో తహసీల్దార్ పరిశీలన



ఎల్కతుర్తి : భీమదేవరపల్లి మండల శివారులో పేదలు వేసుకున్న గుడిసెల స్థలాన్ని ధర్మసాగర్ తహసీల్దార్ రజనీ సోమవారం పరిశీలించారు. భూమిలో గుడిసెలను ఆమె పరిశీలించారు. నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఆదారి శ్రీనివాస్ తహసీల్దార్‌ను కలిసి మాట్లాడారు. ఆన్‌లైన్‌లో ఇటీవలే దరఖాస్తులు చేసుకున్న పేదలకు జీఓ నంబర్ 58 ప్రకారం పట్టాలివ్వాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితోపాటు సీపీఐ నాయకులు రమ, తిరుపతి, కృష్ణారెడ్డి, రావుల తిరుపతి, ఉమ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు

శాయంపేట : యువత మదకద్రవ్యాలకు బానిసలు కావొద్దని ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు కోరారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ర్యాలీ అనంతరం ఆయన మాట్లాడారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం దుర్భరమౌతుందని చెప్పారు. యువత సన్మార్గంలో నడిచి తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తీసుకు



ర్యాలీలో విద్యార్థులు, ఎస్సై వీరభద్రరావు

రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

● టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీనివాసచారి

దామెర : బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని టీడీపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ గన్నోజు శ్రీనివాసచారి తెలిపారు. మండల కేంద్రంలో 'గడప గడపకు గన్నోజు' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా ఆయన పర్యటించి మాట్లాడారు. దామెర మండలంగా ఏర్పడి ఏడేళ్లు గడచినా నూతన ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయలేదని చెప్పారు. అభివృద్ధి చేసినట్టు అధికార పార్టీ నాయకులు చెప్పుకోవడం సరికాదన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళితులకు భూపంపిణీ, ఇతర హామీలు అమలు చేయలేదని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో పరకాల ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గ కార్యదర్శి పిట్టల శ్రీనివాస్, అధికార ప్రతినిధి గంగబోయిన



వృద్ధురాలితో మాట్లాడుతున్న శ్రీనివాసచారి

రవీందర్, పార్టీ పరకాల మండల అధ్యక్షుడు లక్కం ప్రకాశ్, ఉపాధ్యక్షుడు రేగూరి వెంకట్‌రెడ్డి, నడికూడ మండల అధ్యక్షుడు దయ్యాల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి బందెల శివ, సీనియర్ నాయకుడు వీరాంజనేయులు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి సుంకరి దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

ఆ నిధులను ఏం చేశారు?

కాజీపేట అర్బన్: న్యూశాయంపేటకు స్మార్ట్ సిటీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.196 కోట్లను ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఎటువైపు మళ్లించారని బీజేపీ నాయకులు ప్రశ్నించారు. ఈమేరకు న్యూశాయంపేట చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు రామిండ్ల బాబురావు ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది క్రితం న్యూశాయంపేట ఇందిరాగాంధీ విగ్రహం నుంచి రైల్వే గేట్ వరకు రోడ్డు నిర్మాణానికి చీఫ్‌విప్ శంకుస్థాపన చేసిన పనులు ఎక్కడివి అక్కడే ఉన్నాయని విమర్శించారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలి

కాజీపేట: విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివితే ఉద్యోగావకాశాలు వస్తాయని తాళ్ల పద్మావతి విద్యా సంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం అన్నారు. కాజీపేట మండలం సోమిడి గ్రామ శివారులోని తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాను సోమవారం ప్రారంభించారు. 16 జాతీయ, అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి 350 మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ తాళ్ల వంశీ, తాళ్ల చైతన్య, ప్రిన్సిపాల్ డాక్టర్ వేలు రామస్వామి, అధ్యాపకులు పాల్గొన్నారు.

'ఆర్‌జీవై' క్విజ్ పోటీల్లో పాల్గొనండి

ఎల్కతుర్తి : రాజీవ్ గాంధీ యూత్ (ఆర్‌జీవై) ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో యువత పాల్గొనాలని యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మండ సుమన్ గౌడ్ కోరారు. ఆన్‌లైన్ క్విజ్ పోటీలపై యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలోని వీరనారాయణపూర్ గ్రామంలో సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత సెల్ నంబర్ 7661899899కు మిస్డ్ కాల్ ఇచ్చి, తద్వారా మొబైల్‌కు వచ్చే లింక్ ద్వారా బయోడేటాను పూర్తి చేసి 1240 రెఫర్ కోడ్‌ను ఎంటర్ చేసి సబ్మిట్ చేయాలని సూచించారు. దరఖాస్తు చేయడానికి జులై 1 వరకు గడువు ఉందన్నారు. మరుసటి రోజు పరీక్ష ఉంటుందని చెప్పారు. విజేతలకు మొదటి బహుమతిగా ల్యాప్‌టాప్, రెండో బహుమతిగా స్మార్ట్‌ఫోన్, మూడో బహుమతిగా ట్యాబ్ ఇవ్వనున్నట్లు వివరించారు. టాపర్లుగా నిలిచే మహిళలకు ఎలక్ట్రిక్ స్కూటీ ఇవ్వనున్నట్లు తెలిపారు. మరో 10 మందికి ఇయర్ ప్యాడ్లు, హార్డ్



క్విజ్ పోటీల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

డ్రైవ్‌లు, 10 మందికి పవర్ బ్యాంకులు అందిస్తామని చెప్పారు. అనంతరం క్విజ్ పోటీ కరపత్రాలను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి యువత పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల ప్రవీణ్, గ్రామ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్, నాయకులు నలజాల శ్రీనివాస్, ముత్తినేని రాజేశ్, ఏకానందం, విద్యాసాగర్, గోపీ తదితరులు పాల్గొన్నారు.

'దళితబంధు'లో కేటాయించాలి

ఎల్కతుర్తి : దళితబంధు పథకంలో ఎస్సీ ఉపకులాలకు 40 శాతం కేటాయించాలని కోరుతూ ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వెంకటేశం మాట్లాడారు. దళితబంధు మొదటి విడతలో రెండు ఉపకులాలకు మాత్రమే న్యాయం జరిగిందన్నారు. అత్యంత వెనుకబడిన మోచి, హోలియదాసరి, చిందు, డక్కలి, మాస్టిన్, గోసంగి, మాలజంగం, మాలదాసరి, బైండ్ల, తదితర 57 ఉపకులాలకు ఒక్క శాతం కూడా



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అందలేదని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు చల్లా లక్ష్మణ్, దాకూరి సమ్మయ్య, హరిబాబు, సుంచు మల్లయ్య, సతీశ్, వేణు, రాంబాబు, గజ్వేలి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

'అన్ని రంగాల్లో ముస్లింల వెనుకబాటు'

న్యూశాయంపేట: ముస్లిం, మైనార్టీలు విద్య, వైద్యం, ఆర్థిక రంగాల్లో వెనుకబడి ఉన్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న పలు పథకాలు వారికి అందేలా చూడాలని గ్రేటర్ పరిధిలోని మసీదు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఇమామ్, మౌజన్‌ను మిల్లత్ రాబ్తా కమిటీ అధ్యక్షుడు, కాజీపేట అఫ్జల్ బియాబానీ దర్గా పీఠాధిపతి ఖుస్రూపాషా కోరారు. హనుమకొండలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మసీదు కమిటీ బాధ్యులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఆదివారం రాత్రి సమావేశం జరిగింది. రాబ్తా కమిటీ బాధ్యులు సయ్యద్ దస్తగిర్, ముఫ్తీ మినాజ్, అబ్దుల్ ఖార్, అతీఖుర్ రహమాన్, ఖాలీద్ సయీద్, అబ్దుల్ ఖుద్దూస్, నయీమొద్దీన్, మహ్మద్ ఖాలీఖ్ తన్వీర్, అబ్దుల్లా, మహ్మద్ షకీల్ అహ్మద్, మసీదు కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ ఎక్కడ?

హన్మకొండ: హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ మహానగరంలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం ఏమైందని, ఇచ్చిన హామీని నిలుపుకోవడంలో సీఎం కేసీఆర్ విఫలం చెందారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి విమర్శించారు. ఈ మేరకు హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలోని క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌కు నాలుగో బహిరంగ లేఖను రాకేష్‌రెడ్డి సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర జనాభా ప్రస్తుతం 12 లక్షలు దాటిందని, పెరిగిన జనాభాకు అనుగుణంగా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అండర్ గ్రౌడ్ నిర్మాణాన్ని మంత్రి కేటీఆర్, చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా స్పందించకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

చిన్నారులకు బహుమతి

హన్మకొండ కల్చరల్: ఏపీలోని రాజమండ్రికి చెందిన శ్రీరాధాకృష్ణ ట్రస్ట్, శ్రీరాధాకృష్ణ కళాక్షేత్రం ఆధ్వర్యంలో జాతీయస్థాయి సంగీత నృత్య పోటీలు -2023 (కళా సమ్మేళన్)లో నగరానికి చెందిన చిన్నారులు కూచిపూడి నృత్యవిభాగంలో బహుమతి అందుకున్నారు. హనుమకొండ గోపాల్‌పురంలోని శ్రీదుర్గ నృత్యాలయం నిర్వహకురాలు గంప శైలజ శరత్ శిష్య బృందం వడ్లమూడి రేవ, ఎం.యశస్వి, జి.చన్విత, ఎం.చిద్రుపి, కే.వైష్ణవి ద్వితీయ బహుమతి అందుకున్నారు. రాజమండ్రిలో ఆదివారం జరిగిన పోటీల ముగింపు కార్యక్రమంలో చిన్నారులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు నృత్య గురువు శైలజశరత్ అభినందనలు తెలిపారు.